ఒకే రోజు 80 రిజిస్ట్రేషన్లు

నయీంనగర్, సెప్టెంబర్ 6 : కేయూ-ఫాతిమానగర్ రోడ్డులోని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు పెద్ద సంఖ్యలో జరిగాయి. శుక్రవారం మంచి రోజు కావడంతో పాటు వరుసగా రెండు రోజులు (శని, ఆదివారం) సెలవులు వస్తుండడంతో ఒకేరోజు 80 రిజిస్ట్రేషన్‌లు జరిగినట్లు సబ్ రిజిస్ట్రార్ ఆనంద్ తెలిపారు.

రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జనం

అక్షర చిట్‌ఫండ్స్ సంస్థ ఆస్తుల రిజిస్ట్రేషన్ల నిలిపివేత

సుబేదారి, సెప్టెంబర్ 6 : అక్షర చిట్ ఫండ్స్ గ్రూప్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆస్తులను రిజిస్ట్రేషన్ చేయకుండా నిలిపివేసినట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా చిట్స్ డిప్యూటీ రిజిస్ట్రార్ శుక్రవారం సబ్ రిజిస్ట్రార్లకు ఆదేశాలు జారీ చేశారు. కస్టమర్లకు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడంతో బాధితులు గతంలో హనుమకొండ నక్కలగుట్టలోని ఆ సంస్థ ప్రధాన కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కస్టమర్ల డబ్బులతో యాజమాన్యం భూములు కొనుగోలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. చాలామంది ఫిర్యాదు చేయగా ఆ సంస్థకు చెందిన ఆస్తులను యాజమాన్యం ఇతరులకు విక్రయించకుండా రిజిస్ట్రేషన్ శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT HANAMKONDA

O.S.No. 837 of 2013

Between:
Challa Rajireddy ...Plaintiffs
And
Kusuma Savithramma & Others ... Respondents

NOTICE

To:
D-5: Kusuma Sarojana, W/o.Late Sudhakar, age: 70yrs, Occu: Household.
D-6: Kusuraa Chiranjeevi, S/o. Late Sudhakar, age: 45 years, Occu: Pvt Employee.
Both are R/o.H.No.3-43, Shyampet Village & Mandal, Hanumakonda District.

Please take notice that the plaintiff filed the above suit against the Defendant No.5 & 6 in O.S.No.837/2013 on the file of Principal Senior Civil Judge at Hanumakonda. The aforesaid suit is posted on 20-09-2024 for your appearance, you are hereby required to appear before the above Hon'ble Court at 10-30 A.M in person or through an Advocate, fails to appear the matter will be decided in your absence.

//By order of the Hon'ble Court//
Sd/- **G. MURALI KRISHNA RAO,**
Advocate for the Plaintiff,
Nakkalagutta, Hanamkonda.

ఐక్య ఉద్యమాలతోనే బీసీల హక్కుల సాధన

- కామారెడ్డి డిక్లరేషన్ అమలు కోసం మహా ఉద్యమం
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్

ఆల్ పార్టీ రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న దాస్యం వినయ్‌భాస్కర్

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 6 : బీసీ హక్కుల సాధన, కామారెడ్డి డిక్లరేషన్ అమలు, సమగ్ర కులగణన, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం వాటా సాధనకు పార్టీలకతీతంగా బీసీ సమాజం ఐక్య ఉద్యమాలు చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా ఓబీసీ జాక్ ఆధ్వర్యంలో హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతికుమార్ అధ్యక్షతన ఆల్ పార్టీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీతో పాటు తాను వ్యక్తిగతంగా కామారెడ్డి డిక్లరేషన్ అమలు కోసం జరిగే ఉద్యమంలో ముందుంటానని వినయ్‌భాస్కర్ అన్నారు. మహాత్మా పూలే చూపిన మార్గంలో బహుజన హక్కుల కోసం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ.. సకల సామాజిక రంగాల్లో జనాభా దామాషా ప్రకారం వాటా కోసం జరిగే పోరాటంలో ఆల్ ఇండియా ఓబీసీ జాక్ ముందు నడుస్తుందని, చట్టసభల్లో బీసీ వాటా కోసం తెలంగాణలో 400 కిలోమీటర్ల పాదయాత్ర చేశామని, కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్‌లో పొందుపరిచిన అంశాలను సాధించడం కోసం పూలే, అంబేద్కర్, పెరియార్, కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి మహనీయుల స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. గొల్లపల్లి వీరస్వామి, జిలకర శ్రీనివాస్, పటేల్ వనజ, భిక్షపతి, తిరుపతి, అర్షనపల్లి విద్యాసాగర్‌రావు, బాణాల శ్రీనివాస్, సాయిబాబా, కేడల ప్రసాద్, యుగేంధర్, జన్ను సాంబయ్య, పల్లె ప్రశాంత్, సోమ రామ్మూర్తి, చింతకింది కుమారస్వామి, ప్రభంజన్‌యాదవ్, సారంగపాణి, రాచకొండ ప్రవీణ్‌కుమార్, ఎగ్గడి సుందర్ రామ్, గురిమిల్ల రాజు, దారం జనార్దన్, కొంగ వీరస్వామి, చుంచు రాజేందర్, చింతం ప్రవీణ్‌కుమార్, కొండ్ర నరసింగరావు, పులి శ్రీనివాస్, నాయిని భరత్, సింగారపు అరుణ, కొడిపాక దేవిక పాల్గొన్నారు.

ఘనంగా 'ఇనుగాల' జన్మదిన వేడుకలు

మహిళలకు చీరెలు పంపిణీ చేసిన పీఏసీఎస్ చైర్మన్ రవీందర్‌గౌడ్

చీరలు పంపిణీ చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ రవీందర్‌గౌడ్

ఆత్మకూరు, సెప్టెంబర్ 6 : మండలంలోని తిరుమలగిరిలో ఆత్మకూరు గ్రామ నివాసి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి జన్మదిన వేడుకలను పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి 100 మంది నిరుపేద మహిళలకు చీరెలు, స్వీట్లను పంపి ణీ చేశారు. ఇప్పటివరకు తిరుమలగిరిలో రూ.10లక్షలతో అభివృద్ధి పనులు చేశామని, మరో రూ.20లక్షల మరిన్ని ప్రగతి కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. తిరుమలగిరి, ఆత్మకూరు మాజీ సర్పంచ్‌లు బూర రాజేందర్, నాగెలి సామ్యేల్, మాజీ ఉపసర్పంచ్ గడ్డి రమ-కుమారస్వామి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మోరె నగేశ్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు మోరె బాలకృష్ణ, నాయకులు కుసుంబ రాములు, తొగరు తిరుపతి, దూడం రమేశ్ పాల్గొన్నారు.

గృహజ్యోతి విద్యుత్ మీటర్‌కు దరఖాస్తు చేసుకోవాలి

నీరుకుళ్ల శివారులోని కందిబండలో స్థానికులతో మాట్లాడుతున్న డీఈ సామ్యనాయక్

ఆత్మకూరు, సెప్టెంబర్ 6 : మండలంలోని నీరుకుళ్ల గ్రామ శివారులోని కందిబండలో గ్రామస్తులకు హనుమకొండ రూరల్ డీఈ సామ్యనాయక్ గృహజ్యోతి విద్యుత్ మీటర్లపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఇల్లు నిర్మించుకుని విద్యుత్ మీటర్ లేని నిరుపేదలకు ప్రభుత్వం కేవలం రూ.938కే కరెంట్ మీటరు అందిస్తున్నదన్నారు. బీపీఎల్ కిందికి వచ్చే వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో తీసుకుని, దగ్గరలోని సబ్‌స్టేషన్ కార్యాలయంలో లేదా లైన్‌మన్‌కు ఇచ్చి డబ్బులు చెల్లిస్తే విద్యుత్ సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ నెల 17న ప్రారంభమయ్యే ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈ రవి కుమార్ పాల్గొన్నారు.

సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలి

కేయూ రిజిస్ట్రార్‌కు పీడీఎస్‌యూ వినతి

రిజిస్ట్రార్ మల్లారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 6 : కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఎల్ఎల్‌బీ, డిగ్రీ, పీజీ విద్యార్థులకు వెంటనే సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ మల్లారెడ్డికి వినతి పత్రం అందజేశారు. కరోనా కంటే ముందు కేయూ పరిధిలో డిగ్రీ, పీజీ, ఎల్ఎల్‌బీ, ఇతర అన్ని కోర్సుల్లో ఒకటి లేదా రెండు సబ్జెక్టులు ఫెయిల్ అయిన విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఇన్‌స్టంట్, సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించేదని, కానీ నాలుగు సంవత్సరాల నుంచి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణను రద్దు చేయడంతో విద్యార్థులు మళ్లీ సెమిస్టర్ వచ్చే వరకు ఎదురుచూడాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల విలువైన సమయం వృథా కాకుండా యూనివర్సిటీ అధికారులు సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు సతీశ్, కేయూ నాయకులు శశి, పృథ్వీ, శివ, సంగీత, అనూష, ప్రశాంత్, స్వాతి పాల్గొన్నారు.

ఆర్ట్స్ కాలేజీ తనిఖీ

కేయూ ఆర్ట్స్ కాలేజీని శుక్రవారం కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి తనిఖీ చేశారు. కాలేజీలోని సైన్స్, ఆర్ట్స్ సోషల్‌సైన్స్, కామర్స్ విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ బోధన, బోధనేతర సిబ్బంది సమయపాలన పాటించాలని, తరగతులు, ప్రాక్టికల్స్ నిర్వహణలో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా అధ్యాపకులు, సిబ్బంది పనిచేయాలన్నారు. సమయపాలన పాటించని ఉద్యోగస్తులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రిన్సిపాల్ సుంకరి జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ పుల్లా రమేశ్ ఉన్నారు.

కార్పొరేటర్ రాములుకు నేతల నివాళి

కార్పొరేటర్ రాములు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మేయర్ సుధారాణి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వరంగల్, సెప్టెంబర్ 6 : అనారోగ్యంతో మృతిచెందిన 61వ డివిజన్ కార్పొరేటర్ ఎలకంటి రాములు మృతదేహానికి ప్రశాంత్ నగర్‌లోని ఆయన స్వగృహంలో ఎంపీ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కడియం శ్రీహరి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబసభ్యులు రాములు అంత్యక్రియలు నిర్వహించారు. అంతిమయాత్రలో పలువురు స్థానికులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రశాంత్ నగర్ నుంచి డివిజన్‌లోని హిందూ శ్మశాన వాటిక వరకు అంతిమ యాత్ర సాగింది. నివాళులర్పించిన వారిలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు రాకేశ్‌రెడ్డి, నార్లగిరి రమేశ్, పాలడుగుల శివకుమార్, బస్వ యాదగిరి, సీపీఎం నాయకులు చుక్కయ్య, జంపాల రమేశ్, ఓరుగంటి సాంబయ్య, గడ్డం అశోక్, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు నార్లగిరి రామలింగం, అబూబక్కర్, రమణారెడ్డి, కార్పొరేటర్లు ఇమ్మడి లోహిత, విజయశ్రీ రజాలీ ఉన్నారు.

మల్లికార్జునస్వామి ఆలయ హుండీ లెక్కింపు

వేలేరు, సెప్టెంబర్ 6 : మండలంలోని మల్లికుదుర్ల గట్టు మల్లికార్జున స్వామి హుండీ ఆదాయాన్ని శుక్రవారం లెక్కించారు. ఆషాఢం, శ్రావణ మాసాల్లో భక్తులు సమర్పించిన కానుకలను ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వరరావు, దేవాదాయ శాఖ వరంగల్ డివిజనల్ అధికారి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో లెక్కించగా రూ. 1,19,798 సమకూరినట్లు తెలిపారు. అర్చకుడు మహేశ్‌శర్మ, ఆలయ మాజీ డైరెక్టర్లు సాయిమల్లు, చేరాలు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలు అనురాధను సన్మానిస్తున్న ఎంపీడీవో, పీఆర్టీయూ నాయకులు

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం

ఆత్మకూరు, సెప్టెంబర్ 6 : రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు అందుకున్న హౌసుబుజుర్గు ప్రాథమిక పాఠశాల టీచర్ కడ మండ్ల అనురాధను శుక్రవారం ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు అబ్బు బుచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి భుజంగరావు, రాష్ట్ర అసోసియేట్ ఉపాధ్యక్షుడు ఎడ్ల ఉపేందర్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ సభ్యులు రాజు, వేమారెడ్డి, మండల అసోసియేట్ సభ్యుడు ప్రభాకర్, మండల కార్యదర్శి కిరణ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

To-Let / Rent

★ 3BHK Residence 2400 Sft. Semi Furnished as per vastu, Lift & Generator, Car Parking available for Rent @ Reddy colony near Vikas H.School, HNK. 8886996262.
KMM-12144

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం 16 K to 18K, ఏజెంట్ కమిషన్ 6K Ph: 9640258899/9640468899.
NT-331758

RETIRED POLICE SUB INSPECTOR (SI) కావలెను.

యాడ్ ఏజెన్సీ కోసం సబ్ ఇన్‌స్పెక్టర్ ర్యాంకులో రిటైర్డ్ పోలీసు అధికారిని కన్సల్టెంట్‌గా నియమించుకోడానికి వెతుకుతున్నాము. నెలవారీ వేతనం నెలకు రూ. 30,000/- నెలలో 10 రోజులు మాత్రమే పని దినాలు.

వివరాల కోసం సంప్రదించండి
Suryodaya Colony
Near Kamineni Hospital, LB Nagar
Hyderabad-500074
Cell: 8499000333
You Can Also Send your Details to
hrsribalajiads@gmail.com

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

రైల్వేస్టేషన్‌లో అర్ధరాత్రి ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేస్తున్న పోలీసులు

కాజీపేటలో సీపీ తనిఖీలు

కాజీపేట, సెప్టెంబర్ 6 : పట్టణంలోని విష్ణుపురి, సోమిడి తదితర ప్రాంతాలతో పాటు రైల్వే స్టేషన్‌ల్లో వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా గురువారం అర్ధరాత్రి తనిఖీలు నిర్వహించారు. స్థానిక పోలీసులు చేపడుతున్న పోలీస్ పెట్రోలింగ్ తీరు, మద్యం షాపులు, ఇతర వ్యాపార సంస్థలు పాటిస్తున్న సమయపాలనపై క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఆరా తీశారు. కాజీపేట రైల్వే స్టేషన్‌లో పలువురు ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేయించారు. తనిఖీల్లో కాజీపేట సీఐ సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫోన్ పోతే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయండి

సుబేదారి : సెల్‌ఫోన్ పోతే వెంటనే యజమానులు సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని సీపీ సూచించారు. ఫోన్లు పోగొట్టుకున్న వారి కోసం వరంగల్ సీసీఎస్ పోలీసుల ఆధ్వర్యంలో సెల్‌ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటి వరకు పోర్టల్‌లో ఫిర్యాదు చేసిన 7427 ఫోన్లకు 3,998 గుర్తించి 2,846 ఫోన్లను బాధితులకు అందిచినట్లు తెలిపారు.

ప్రజలకు అండగా నిలుస్తా : మాజీ ఎమ్మెల్యే చల్లా

పరకాల. సెప్టెంబర్ 6 : పరకాల ప్రజలకు అండగా నిలుస్తానని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. పట్టణంలో ఇటీవల గువ్వ రాములు, బొచ్చు రాజయ్య మృతి చెందగా, వారి కుటుంబాలను పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బండి సారంగపాణి, చందుపట్ల తిరుపతిరెడ్డి, నిప్పాని సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్ శనిగరపు రజినీ పాల్గొన్నారు.

రాజేశ్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ఐటీఐలో 4వ ఫేజ్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలి

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 6 : ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐల్లో 4వ ఫేజ్ అడ్మిషన్లకు ఈనెల 20లోగా https://iti.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని వరంగల్ ప్రభుత్వ ఐటీఐ కన్వీనర్, ప్రిన్సిపాల్ చందర్ ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మిషన్లు ఈనెల 11 నుంచి 20వ తేదీ వరకు రోజూ ఉదయం 11 నుంచి ప్రారంభిస్తామని, రిజిస్ట్రేషన్ ఫారం, ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరుకావాలని సూచించారు.

పేదలకు ఇళ్లు నిర్మించాలి

పరకాల, సెప్టెంబర్ 6 : అర్హులైన పేదలకు వెంటనే ఇళ్లను నిర్మించి ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని కారల్‌మార్క్స్ కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలుగా వందలాది మంది నిరుపేదలు ఇంటి కిరాయిలు చెల్లించలేక తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. సీపీఐ భూ పోరాటంలో భాగంగా పట్టణ శివారులోని ప్రభుత్వ భూమిలో ఎంతోమంది నిరుపేదలు గుడిసెలు వేసుకుని దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని పేర్కొన్నారు. పేదలను గుర్తించి వారికి ఇళ్లు నిర్మిస్తామని చెప్పిన కాంగ్రెస్, ప్రభుత్వం ఏర్పాటు చేసి నెలలు గడుస్తున్నా ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఈ నెల 11 నుంచి 17 వరకు జరుగనున్న తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల సందర్భంగా 16వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సదస్సుకు రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు హాజరవుతారన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలు మంద సదాలక్ష్మి, మండల బాధ్యులు వేణుగోపాల్, రవి, ఉమా, పోచమ్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి భిక్షపతి

మట్టి వినాయకులను పూజించాలి

కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్, సెప్టెంబర్ 6 : కృత్రిమ రంగులు, రసాయనాల వల్ల జల వనరులు కాలుష్యానికి గురవుతాయని, అందరూ మట్టి వినాయకులను పూజించాలని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ముందు కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ సునీత మాట్లాడుతూ.. మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. చెరువులు కలుషితం కాకుండా, జల జీవులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఈఈ సుభాశ్‌నాయక్ పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి : మేయర్

మట్టి వినాయకులను పూజించి, పర్యావరణాన్ని కాపాడాలని మేయర్ గుండు సుధారాణి అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో తయారు చేసిన మట్టి వినాయక విగ్రహాలను బల్దియా కౌన్సిల్ హాల్‌లో కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో బల్దియా అదనపు కమిషనర్ రాజేందర్‌రెడ్డి, కార్యదర్శి విజయలక్ష్మి, మెప్మా టౌన్ ప్రాజెక్ట్ అధికారి కోలా రాజేశ్‌కుమార్, టీఎంసీఈ రమేశ్, సీవో శ్రీలత పాల్గొన్నారు.

కాలుష్య రహిత సమాజం కోసం ముందుకు రావాలి : ఎంపీ కావ్య

కాలుష్య రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎంపీ కడియం కావ్య అన్నారు. మెడిహిల్ హాస్పిటల్ వారి సౌజన్యంతో జుబేదాస్ హోమ్ కేర్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో కనకదుర్గ కాలనీలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. మట్టిని పూజిస్తే ప్రకృతిని పూజించినట్లేనన్నారు.

మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

కాజీపేట/ఐనవోలు/హనుమకొండ చౌరస్తా : మాజీ కార్పొరేటర్ జక్కుల రమాయాదవ్, పీస్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ సర్వర్, స్థానిక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేశారు. కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, సీఐ సుధాకర్‌రెడ్డి, పీస్ కమిటీ సభ్యులు షేక్ మహమూద్, హబీబ్, కల్యాణ్, పర్వీన్, సజ్జు, బాబా, నీలక్క పాల్గొన్నారు. ఐనవోలు ఎంపీపీఎస్‌లో మందుస్తుగా వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. హెచ్ఎం వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు భీమళ్ల సారయ్య, వెంకటేశ్వర్‌రావు, లక్ష్మి, విజయ, సీఆర్ రేవతి పాల్గొన్నారు. పర్యావరణానికి మేలుచేసే మట్టి వినాయకులను పూజించాలని ప్రముఖ సామాజికవేత్త పర్యావరణ ప్రేమికులు నిమ్మల శ్రీనివాస్ అన్నారు. కుమార్‌పల్లిలోని రికార్డ్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు కుసుమ సురేశ్ ఆధ్వర్యంలో 200 విగ్రహాలు, వినాయక వ్రతకల్ప పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బైరి లక్ష్మి, రికార్డ్ సర్వీస్ సొసైటీ సెంట్రల్ కో ఆర్డినేటర్ కుసుమ కవిత, ముఖ్యకార్యదర్శి కుసుమ రమేశ్ పాల్గొన్నారు.

గణేశ్ మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

దామెర : గణేశ్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా నిబంధలను పాటించాలని ఎస్సై కొంక అశోక్ అన్నారు. శుక్రవారం పలు గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న వినాయక మండపాలను ఎస్సై సందర్శించారు. అత్యవసర సమయంలో 100 డయల్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

ఐనవోలు : మండల కేంద్రంలో పాఠశాలలో ముందస్తు గణపతి వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు

మట్టి వినాయకులను పూజించాలి

న్యూశాయంపేట : గ్రేటర్ పరిధి 31వ డివిజన్ న్యూశాయంపేట పద్మశాలీ వెల్ఫేర్ అసోసియేషన్ బాధ్యులు గుజ్జటి నాగరాజు, కడవేరు శ్రీనివాస్, దోమల రవీందర్ ఆధ్వర్యంలో పద్మశాలి కమ్యూనిటీ హాల్లో పీటీసీ అడిషనల్ డీసీపీ వేముల శ్రీనివాస్ మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో దేవులపల్లి జానకీరాములు, గుండు సదానందం, చందనాల కోదండపాణి, కోడం సంపత్, మురళీకృష్ణ, శ్యాసుందర్, కృష్ణ, రమేశ్, దేవేందర్ పాల్గొన్నారు.

'రామమ్' ఆధ్వర్యంలో..

హనుమకొండ చౌరస్తా: పర్యావరణ పరిరక్షణలో భాగంగా రామమ్ చిట్‌ఫండ్స్ ఆధ్వర్యంలో హనుమకొండ కాళోజీ జంక్షన్‌లో మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. రామమ్ చిట్‌ఫండ్స్ చైర్మన్ బన్న సుధాకర్, ఎండీ శ్రీరామోజు గిరిబాబు, సంస్థ సిబ్బంది సునీల్, రాజ్‌కుమార్, రవికుమార్, యాదగిరి, రమేశ్, వినోద్, శ్రీనివాస్, శ్రీధర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న ఎంపీ కడియం కావ్య

కాజీపేట : మట్టి గణపతుల పంపిణీలో సీఐ సుధాకర్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా: మట్టిగణపతులను పంపిణీ చేస్తున్న రామమ్ చిట్‌ఫండ్ చైర్మన్, ఎండీ

న్యూశాయంపేట: మట్టి విగ్రహాల ప